తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
ఆదివారం, జనవరి 4, 2026 | సంపుటి-4 సంచిక-19 పేజీలు-8
The Largest Readers Local Digital Daily

## మున్సిపల్ ఎన్నికలలో బీఆర్ఎస్ సత్తా చాటాలి

- తూప్రాన్ చైర్మన్ పదవి దక్కించుకోవాలి
- పార్టీ కార్యకర్తలు కష్టపడి పనిచేయండి
- అధైర్య పడకండి.. అండగా ఉంటా
- మాజీ మంత్రి హరీష్ రావును కలిసిన తూప్రాన్ మున్సిపల్ బిఆర్ఎస్ నాయకులు



3



# కలెక్టర్ సాబ్ జర దేఖో




- సమీకృత కలెక్టరేట్‌కు పగుళ్ళు
- రూ.67 కోట్లతో నిర్మించారు
- నిర్మాణం చేసిన రెండేండ్లకే స్లాబుకు, గోడలకు పగుళ్లు
- వానలు పడితే ఉరుపులు
- ప్రమాదకరంగా మెట్లపై స్లాబు

2

చిన్న ఇల్లు కట్టుకుంటేనే నాణ్యత విషయంలో రాజీపడకుండా ఎంతో జాగ్రత్తగా కట్టుకుంటాం. కానీ పదికాలాలపై మన్నికగా ఉండాల్సిన మెదక్ సమీకృత కలెక్టరేట్ నిర్మించిన రెండేళ్లకే బీటలువారింది. ముందు భాగంలోని ప్రధాన ప్రాంగణం స్లాబు, రెండో అంతస్తులోని స్లాబు వర్షాలు కురిసినప్పుడు ఉరుస్తున్నాయి. ప్రస్తుతం కలెక్టరేట్ ఛాంబర్ వద్ద మెట్లపై స్లాబు భారీగా బీటలు వారి కూలడానికి సిద్ధంగా ఉంది. అలాగే రెండో మొదటి అంతస్తులో విద్యాశాఖ కార్యాలయం గోడకు సైతం భారీగా బీటలు వారాయి. ప్రధాన ప్రాంగణంలోని గోడలు సైతం బీటలు వారుతున్నాయి

మెదక్ ప్రతినిధి, (సిరి న్యూస్):



# ఫలించిన ప్రజల ఆందోళనలు

- అధికారుల హెచ్చరికలతో
- గేటు తొలగించిన సీడు పరిశ్రమ యజమానులు
- చెరువు శిఖం కబ్జా నుండి రోడ్డును తొలగించాలని డిమాండ్

మనోహరాబాద్, జనవరి 3 (సిరి న్యూస్): చెరువు శిఖం భూమిని కబ్జా చేసి రోడ్డు నిర్మాణం చేయడమే కాకుండా పరిశ్రమకు గేటును అమర్చుకున్నారు. అది చాలక చెరువులోకి నీరు తాగడానికి పశువులు, చేపలు పట్టడానికి మత్స్యకారులకు అవకాశం లేకుండా కంచెను ఏర్పాటు చేశారు ఆ ప్రబుద్ధులు. దీంతో గ్రామపంచాయతీ పాలకవర్గం, రైతులు, గ్రామస్తులు వరుసగా రెండు మూడు రోజులు ఆందోళనలు, ధర్నాలు చేపట్టారు. స్పందించిన ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు తక్షణమే గేటును తొలగించి కంచెను తీసివేయాలని పరిశ్రమ యజమానులకు ఆదేశాలిస్తూ హెచ్చరికలు చేశారు. గత్యంతరం లక యాజమాన్యం దిగివచ్చి గేటును మాత్రమే తొలగించారు. చెరువుకు వేసిన కంచెను, అక్రమంగా నిర్మించిన రోడ్డును తొలగించాల్సి ఉందని గ్రామస్తులు తెలిపారు.

3





నిమ్జ్ భూసేకరణపై చర్చించకుండానే

## వెనుదిరిగిన జేసీ

- భూసేకరణ నోటిఫికేషన్ రద్దు చేయాలని రైతుల ఆందోళన
- తహసీల్దార్‌పై అసహనం వ్యక్తం చేసిన జేసీ

8

కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా

## ప్రభుత్వ విద్యా సంస్థలు

- పటాన్ చెరు శాసనస భ్యులు గూడెం మహిపాల్ రెడ్డి
- మెదక్ ఎంపీ రఘునందన్ రావు

8



# కలెక్టర్ సాబ్ జర దేఖో






చిన్న ఇల్లు కట్టుకుంటేనే నాణ్యత విషయంలో రాజీపడకుండా ఎంతో జాగ్రత్తగా కట్టుకుంటాం. కానీ పదికాలాలపై మన్నికగా ఉండాల్సిన మెదక్ సమీకృత కలెక్టరేట్ నిర్మించిన రెండేళ్లకే బీటలువారింది. ముందు భాగంలోని ప్రధాన ప్రాంగణం స్లాబు, రెండో అంతస్తులోని స్లాబు వర్షాలు కురిసినప్పుడు ఉరుస్తున్నాయి. ప్రస్తుతం కలెక్టరేట్ ఛాంబర్ వద్ద మెట్లపై స్లాబు భారీగా బీటలు వారి కూలడానికి సిద్ధంగా ఉంది. అలాగే రెండో మొదటి అంతస్తులో విద్యాశాఖ కార్యాలయం గోడకు సైతం భారీగా బీటలు వారాయి. ప్రధాన ప్రాంగణంలోని గోడలు సైతం బీటలు వారుతున్నాయి

మెదక్ ప్రతినిధి, (సిరి న్యూస్):

- సమీకృత కలెక్టరేట్‌కు పగుళ్ళు
- రూ.67 కోట్లతో నిర్మించారు
- నిర్మాణం చేసిన రెండేండ్లకే స్లాబుకు, గోడలకు పగుళ్లు
- వానలు పడితే ఉరుపులు
- ప్రమాదకరంగా మెట్లపై స్లాబు





## నాణ్యత లోపంతోనే రెండేళ్లకే పగుళ్ళు

కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించిన సమీకృత కలెక్టరేట్ భవనం పది కాలాల పాటు ధృడంగా ఉండాల్సింది పోయి రెండేళ్లకే పెద్ద పెద్ద పగుళ్లు పెట్టడం నిర్మాణంలో జరిగిన నాణ్యతా లోపాలను బహిర్గతం చేస్తుంది. కలెక్టర్ ఛాంబర్ వద్ద మెట్లపై పలు చోట్ల స్లాబు బీటలు వారింది. అలాగే భవనం ముందు భాగంలో పలు చోట్ల గోడలు బీటలు వారుతున్నాయి. అలాగే రెండో అంతస్తు విద్యాశాఖ కార్యాలయం వద్ద గోడ రెండు వైపులు పెద్ద పెద్ద పగుళ్లు పెట్టింది. రూ.67కోట్లతో నిర్మించిన భవనం ఎన్నెండ్లు సరిగ్గా ఉంటుందా? లేదా అనే అనుమానాలను పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించిన కలెక్టరేట్ భవనం రెండేళ్లకే బీటలు వారుతుండటంపై కలెక్టర్ ఎలాంటి చర్యలు చేపడుతారని జిల్లా ప్రజలు ఎదురు చూస్తున్నారు నాణ్యతా లోపంతో నిర్మించిన అధికారులపై చర్యలు తీసుకుంటారా? లేదా మమ అనిపిస్తారా అనేది వేచి చూడాల్సిందే.



## రూ.67.07కోట్లతో కలెక్టరేట్ నిర్మాణం

రెండేళ్ల క్రితం మెదక్ జిల్లా కేంద్రంలోని ఔరంగాబాద్ శివారులో 30 ఎకరాల విస్తీర్ణంలో రూ.67.07కోట్లతో మెదక్ జిల్లా సమీకృత కలెక్టరేట్ భవన సముదాయం నిర్మించారు. మూడేళ్లపాటు సుదీర్ఘంగా నిర్మాణం కొనసాగింది. ఇప్పటికే రోడ్డుకు కింది భాగంలో నిర్మించారని, నిర్మాణ స్థాయి సరిగలేదని అప్పట్లోనే అనేక విమర్శలు వెల్లువెత్తాయి. మొత్తానికి నిర్మాణం పూర్తి చేసుకున్న సమీకృత కలెక్టరేట్ భవనాన్ని అప్పటి సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు 2003 అగస్టు 23వ తేదిన ఎంతో అర్భాటంగా ప్రారంభించారు. నిర్మించిన ఏడాదిలోనే సముదాయంలోని రెండో అంతస్తులో వర్షాలకు ఉరుపులు మొదలయ్యాయి. కాని ఇప్పటి వరకు వాటిని సరిచేసి మరమ్మత్తులు చేసిన దాఖలాలు లేవు. వర్షం కురిసిన ప్రతిసారి కలెక్టరేట్ ముందు భాగం ప్రధాన ప్రాంగణంతోపాటు పలు చోట్ల వర్షపునీరు కారుతూనే ఉంటుంది.




# ఫలించిన ప్రజల ఆందోళనలు

- అధికారుల హెచ్చరికలతో
- గేటు తొలగించిన సీడు పరిశ్రమ యజమానులు
- చెరువు శిఖం కబ్జా నుండి రోడ్డును తొలగించాలని డిమాండ్

**మనోహరాబాద్, జనవరి 3. సిరి న్యూస్) :** చెరువు శిఖం భూమిని కబ్జా చేసి రోడ్డు నిర్మాణం చేయడమే కాకుండా పరిశ్రమకు గేటును అమర్చుకున్నారు. అది చాలక చెరువులోకి నీరు తాగడానికి పశువులు, చేపలు పట్టడానికి మత్స్యకారులకు అవకాశం లేకుండా కంచెను ఏర్పాటు చేశారు ఆ ప్రబుద్ధులు. దీంతో గ్రామ పంచాయతీ పాలకవర్గం, రైతులు, గ్రామస్తులు వరుసగా రెండు మూడు రోజులు ఆందోళనలు, ధర్నాలు చేపట్టారు. స్పందించిన ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు తక్షణమే గేటును తొలగించి కంచెను తీసివేయాలని పరిశ్రమ యజమానులకు ఆదేశాలిస్తూ హెచ్చరికలు చేశారు. గత్యంతరం లక యాజమాన్యం దిగివచ్చి గేటును మాత్రమే తొలగించారు. చెరువుకు వేసిన కంచెను, అక్రమంగా నిర్మించిన రోడ్డును తొలగించాల్సి ఉందని గ్రామస్తులు తెలిపారు. మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం ముప్పిరెడ్డిపల్లి గ్రామ శివారు పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న పల్లి చెరువు శిఖం ఎఫ్ టి ఎల్ స్థలాన్ని నియో సీడ్ పరిశ్రమ యజమానులు కబ్జా చేసి రోడ్డు నిర్మించుకున్నారు. చెరువులోకి వెళ్లకుండా రోడ్డుకు అడ్డంగా గేటును ఏర్పాటు చేశారు. ఇది చాలక చెరువు చుట్టూరా కంచెన ఏర్పాటు చేయడంతో నీరు తాగడానికి పశువులు, చేపలు వేటాడడానికి మత్స్యకారులకు వెళ్లడానికి వీలు లేకుండా చేశారు. ఇది గమనించిన స్థానిక సర్పంచ్ రాజనర్సింహ, ఉప సర్పంచ్ రామిరెడ్డి, వార్డు సభ్యుడు సాధు సత్యనారాయణ తో పాటు తోటి సభ్యులు, గ్రామస్తులు , రైతులు వరుసగా రెండు మూడు రోజులు ఆందోళనలు చేపట్టారు. స్పందించిన ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని పూర్తిస్థాయిలో పరిశీలించారు. పరిశ్రమ యాజమానికి నోటీసులు జారీ తక్షణమే గేటు తొలగించాలని, కంచెను తీసివేయాలని హెచ్చరించారు. దీంతో జంకుదిన్న సీడ్ పరిశ్రమ యాజమాని శనివారం చెరువులోకి వెళ్లడానికి అడ్డుగా ఉన్న గేటును తొలగించారు. గేటు సరే... మరి... ఎఫ్ టి ఎల్ స్థలంలో నిర్మించిన రోడ్డును తొలగించాలని, అలాగే చెరువుకు అడ్డంగా వేసిన కంచెను తీసివేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# జోగిపేటలో ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ

- కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్



**అందోల్ జనవరి 3 (సిరి న్యూస్) :** తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ శనివారం ,జోగిపేట పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ సౌజన్య , వైద్యులతో కలిసి ఆస్పత్రిలోని వార్డులన్నీ కలియతిరిగారు. ఆస్పత్రిలో రోగులతో నేరుగా ముచ్చటించారు. ఇక్కడ అందుతున్న వైద్య తీరు గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. ఏదైనా సమస్యలు ఉంటే దృష్టికి తీసుకురమ్మని ఆయన కోరగా ఎలాంటి సమస్యలు లేవని పేషెంట్లు వెల్లడించినట్లు వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సౌజన్య, ఆస్పత్రి యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలో బీఆర్ఎస్ సత్తా చాటాలి

- తూప్రాన్ చైర్మన్ పదవి దక్కించుకోవాలి
- పార్టీ కార్యకర్తలు కష్టపడి పనిచేయండి
- అధైర్య పడకండి.. అండగా ఉంటా
- మాజీ మంత్రి హరీష్ రావును కలిసిన తూప్రాన్ మున్సిపల్ బిఆర్ ఎస్ నాయకులు



**తూప్రాన్ జనవరి 3 సిరి న్యూస్ :** తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని తూప్రాన్ మాజీ కౌన్సిలర్లు మాజీ మంత్రి హరీష్ రావు సిద్దిపేట ఎమ్మెల్యే ను హైదరాబాదులోని కోకాపేట తన నివాసంలో శనివారం రోజు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు రాజకీయ విధివిధానాల గురించి త్వరలో రాబోయే మున్సిపల్ ఎన్నికలలో బి ఆర్ ఎస్ పార్టీ ని గెలిపించుకొని తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ పదవిని దక్కించుకోవాలని కార్యకర్తలకు అన్నివేళలా అండగా ఉండాలని ఎన్ని కష్టనష్టాలు వచ్చినా భయపడకూడదు అన్నివేళలా నేను సాయ సహకారాలు అందిస్తానని మీకు తోడుగా ఉంటానని మాజీ మంత్రి హరీష్ రావు కౌన్సిలర్లకు చెప్పడంతో కొత్త ఉత్సాహంతో ముందుకు సాగుతామని రాబోయే మున్సిపల్ ఎలక్షన్లలో భారీ మెజారిటీతో కౌన్సిలర్లను గెలుచుకొని మున్సిపల్ చైర్మన్ పదవిని దక్కించుకుంటామని కౌన్సిలర్లు లావణ్య దుర్గారెడ్డి అరుణ వెంకట్ గౌడ్ పద్మ మల్లేష్ ఉమా సత్య లింగం మైనార్టీ నాయకుడు సత్తార్ నాగేందర్ రెడ్డి ప్రవీణ్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తెలిపారు..







# సమాజంలో మహిళల పాత్ర ఎంతో కీలకం

• అల్లాదుర్గం సిఐ రేణుక రెడ్డి

**పెద్ద శంకరంపేట జనవరి 3 (సిరి న్యూస్) :** పెద్ద శంకరంపేట్. ప్రస్తుత సమాజంలో మహిళల పాత్ర ఎంతో కీలక మని అల్లాదుర్గం సిఐ రేణుక రెడ్డి అన్నారు. శనివారం పెద్ద శంకరంపేట లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో నిర్వహించిన సప్తశక్తి సంగమం మాతృ సమ్మేళనం కార్య క్రమంలో పాల్గొని మాట్లాడారు. మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించాలని ఆమె పేర్కొన్నారు. మహిళలు ఇంటికి పునాది లాంటివారు అని ఇంటి తో పాటు సమాజ అభివృద్ధికి కూడా మహిళలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. చిన్నచిన్న సమస్యలు ఏమైనా ఉంటే సర్దుకుపోవాలని పేర్కొన్నారు. మహిళలు వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు కుటుంబ సభ్యుల ఆరోగ్యం లో మహిళలు కీలకపాత్ర పోషి స్తారని పేర్కొన్నారు. విశ్వహిందూ పరిషత్ దుర్గా వాహిని ఉత్తర ప్రాంత సంయోజక్ అనసూయ రెడ్డి మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాలలో మహిళలకు ఎంతో గౌరవం ఉందన్నారు. మహిళలు ప్రతి ఇంటిలో రామాయణం మహాభారతం భగవద్గీత పాటించాలన్నారు. కుటుంబ సభ్యులకు పిల్లలకు రామాయణ మహాభా రత భగవద్గీత లను బోధించడం ద్వారా చిన్నారులలో ఉన్నత విలువలు పెంపొం దించడం జరుగుతుందన్నారు. మన భవిష్యత్తు తరాలకు ఆధ్యాత్మికత వైపు నడి పించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. భారతీయ సంస్కృతి సాంప్ర దాయాలను ముందు తరాల వారికి అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పేట సర్పంచ్ జంగం రేణుక శ్రీనివాస్ వైద్యాధికారులు సుష్మ శ్వేత. వి హెచ్ పి మహిళా అధ్యక్షురాలు కలాలి రాజేశ్వరి పాఠశాల అధ్యక్షులు దాదిగారి గంగాధర్ ప్రధాన కార్యదర్శి క్రాంతి లాల్ ప్రధానాచా ర్యులు లక్ష్మీనారాయణ. ప్రబంధ కార్మిక సభ్యులు. ఆర్ఎస్ఎస్ బాధ్యులు జైహింద్ రెడ్డి శ్రీనివాస్ పున్నయ్య ప్రకాశం రవి వర్మ సీతారామారావు దేశ్పాండే. సతీష్ గౌడ్. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్



- పాలకవర్గంతో కదిలి సమస్యలు తెలుసుకుని
- రెండవ రోజు గ్రామంలో విస్తృత పరిశీలన
- స్వాగతిస్తూ సమస్యలు తెలుపుతూ

**కౌడిపల్లి జనవరి 3 ( సిరి న్యూస్) :** కౌడిపల్లి మండల కేంద్రంలో శనివారం సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్ , ఉప సర్పంచ్ శ్వేత మల్లికార్జున్ గౌడ్ ,వార్డు సభ్యులు గ్రామంలో సుడిగాలి పర్యటన చేశారు. గ్రామంలో మంజూరైన , నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి లబ్ధిదారు లతో నిర్మాణ పనులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కృష్ణ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదోడి సొంతింటి కలను నెరవేర్చే ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగింద న్నారు. కౌడిపల్లి గ్రామానికి మొత్తం 32 ఇండ్లు మంజూరు కాగా అందులో ప్రస్తుతం 18 ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని మరో ఏడు ఇండ్లు రెండు రోజుల్లో పనులు ప్రారంభమవుతాయని అలాగే మరో ఏడు ఇండ్లు ఇతర కారణాల వల్ల నిలిచిపోయాయని వాటిని కూడా అధి కారులతో చర్చించి పనులు ప్రారంభ మయ్యే విధంగా చూస్తానని అన్నారు. అందరి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో చర్చించారని ఇండ్ల నిర్మాణానికి డబ్బులు లేక ఇబ్బందులు పడేవారు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే కాంట్రాక్టర్ తో చర్చించి ఇందిరమ్మ ఇండ్లకు వచ్చే బిల్లుతో ఇల్లు పూర్తి చేసే విధంగా నిర్మాణం చేయి స్తానని హామీ ఇచ్చాడు. అలాగే గ్రామంలో సుడిగాలి పర్యటన చేసి గ్రామంలో మంచినీటి సమస్యను నల్లాలు ఇంటింటికి యేలా అందుతున్నాయి ప్రతి ఇంటికి స్వయంగా చూసి తెలుసుకున్నారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పన కు కృషి చేస్తానని గ్రామస్తులు ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తనకు చెప్పాలని సమస్య పరి ష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, మక్బుల్ , మురళి నాయక్, రమేష్ నాయక్, దేవేందర్, లక్ష్మి, సందీప్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కౌడ శ్రీనివాస్ గుప్తా, వెంకటేష్ గుప్తా, శ్రీధర్ గుప్తా, వెంక టేశ్వరరావు, నాగరాజ్, సత్యనారాయణ గౌడ్, రమేష్ గౌడ్, శ్రీకాంత్, అశోక్, కారోబర్ ఎల్లం, యువకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# చిలిపిచేడ్ పోలీస్ భద్రత వారోత్సవ




**చిలిపిచేడ్ జనవరి 3(సిరి న్యూస్) :** చిలి పిచేడ్ మండల కేంద్రంలో చౌరస్తా వద్ద శనివారం రోజు సాయంత్రం వాహనదారు లకు హెల్మెట్ తప్పనిసరి ధరించాలని వాహ నదారులకు అవగాహన కల్పించారు. వాహనం నడిపేటప్పుడు హెవీ స్పీడు వెళ్ల కూడదని వెళ్లే వారూ హెల్మెట్ తప్పనిసరిగా పాటించాలి. అలాగే డ్రైవింగ్ చేసేటప్పుడు డ్రింక్ చేయకూడదని చిలిపిచేడ్ పోలీస్ సిబ్బంది చౌరస్తా వద్ద ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ, నర్సింలు పాల్గొన్నారు. హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని సూచించడం జరి గింది ప్రధానంగా రోడ్లపై ప్రయాణం చేసే వాహనదారులు రోడ్డు మలిపే సమయంలో ముందు వెనక చూసుకోవాలని సూచిం చడం జరిగింది హెల్మెట్ ధరించడం వల్ల అనుకోని సమయంలో ప్రమాదం జరిగి నప్పు డు తలభాగం దెబ్బ తగలకుండా జాగ్ర త్తగా మనల్ని కాపాడుతుందని మనకు ప్రాణానికి కవచంగా వాహనం నడిపే వారి కి ప్రాణాలను కాపాడే విధంగా తోడుగా ఉంటుందని చిలిపిచేడ్ ఎస్ఐ, నర్సింలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వాహనదారులు పాల్గొన్నారు.

# మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

• ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన సర్పంచ్ కృష్ణ గౌడ్




**కౌడిపల్లి జనవరి 3 (సిరి న్యూస్) :** మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని కౌడిపల్లి సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్ అన్నారు. మండల కేంద్రమైన కౌడిపల్లి మండల మహిళా సమైక్య భవనంలో శనివారం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్ ఉపసర్పంచ్ శ్వేత మల్లికార్జున్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు గ్రామ సంఘం అధ్యక్షురాలు పూర్ణిమ ,రాధిక ఆధ్వర్యంలో మహిళా సంఘాల మహిళలకు చీరలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ కృష్ణ గౌడ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందన్నారు మహిళా సాధికారత కోసం సంఘాల ద్వారా పావుల వడ్డీ రుణాలను అందించడం జరుగుతుందన్నారు సంఘాల మహిళలు పావలా వడ్డీ రుణాలను సమైక్య సంఘం ద్వారా అందే ప్రయోజనాలను వినియోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు.ఇప్పటికే రేవంత్ రెడ్డి మహిళల కోసం గృహ జ్యోతి ఉచిత బస్సు వడ్డీ లేని రుణాలు ఇలా అనేక కార్యక్రమాలను అందించడం జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో సీసీలు సబిత, రజిత, వివో ఏలు ఏసు ,లాల్య , చిన్న సంఘాల సభ్యులు ,తదితరులు ఉన్నారు.

# తూప్రాన్ ఎస్సై శివనందం బదిలీ



**తూప్రాన్ జనవరి 3 సిరి న్యూస్) :** తూప్రాన్ మున్సిపల్ మండల ఎస్ ఐ గా గత రెండున్నర సంవత్సరాలుగా విధులు నిర్వహించిన తూప్రాన్ ఎస్ఐ శివానందం శనివారం రోజు ఎస్పీ ఆదేశాల మేరకు మెదక్ ఎస్పీ ఆఫీసులో రిపోర్ట్ చేయడం జరిగింది ప్రస్తుతం ఎస్ఐ 2 గా ఉన్న జ్యోతి ఎస్ఐ బాధ్యతలు నిర్వహిస్తారని తూప్రాన్ సిఐ రంగాకృష్ణ తెలిపారు బదిలీపై వెళుతున్న ఎస్ఐ శివానందాన్ని సన్మానించిన సిఐ రంగ కృష్ణ తూప్రాన్ పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ శివనందం బధిలి కావడంతో తూప్రాన్ సిఐ రంగ కృష్ణ శాలవతో సన్మానించారు గత రెండున్నర సంవత్సరాలు తూప్రాన్ కు సేవాలందించారని ఇప్పుడు మెదక్ స్పెషల్ బ్రాంచ్ కు బదిలీ పై వెళుతున్నారని సిఐ రంగ కృష్ణ తెలిపారు తూప్రాన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది రెండున్నర సంవత్సరాలు తమ తోపాటు ప్రజలకు సేవలందించిన ఎస్ఐ శివానందం బదలీ కావడంతో వారు పూలు మాలలతో శాలువాలతో సిబ్బంది సన్మానించి వీడుకోలు పలికారు ఎసై శివనందం మాట్లాడుతూ నాకు సహకరించిన మండల ప్రజలకు అధికారులకు పోలీస్ స్టేషన్ సిబ్బందికి మీడియా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలి



**తూప్రాన్ జనవరి 3 సిరి న్యూస్) :** తూప్రాన్ మున్సిపల్లో జిల్లా అదనపు కలెక్టర్ నాగేష్ శనివారం రోజు తూప్రాన్లో ఎన్నికల్ కౌంటింగ్ హాల్ పరిశీ లనతూప్రాన్ మున్సిపల్ ఎన్నిక లను శాంతియుత వాతావర ణంలో జరుపుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ నాగేష్ సూచించారు మున్సిపల్ కమిష నర్ గణేష్రెడ్డి తూప్రాన్ మండల తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి తో కలిసి పట్టణ సమీ పంలోని నోబుల్ కళాశాలను సందర్శించారు ఈ సదర్భంగా మాట్లాడుతూ త్వరలో మున్సిపల్ ఎన్నికలు జరుగనున్నట్లు తెలిపారు ఇప్పటికే ఓటరు జాబితా విడుదల చేసిన సంగతి తెలిసిందే త్వరలోనే రిజర్వేషన్లు ఖరారు కానున్నట్లు పేర్కొన్నారు ఇందుకోసం ఎన్నికల అనంతరం బ్యాలేట్ బాక్స్లను స్ట్రాంగ్ రూంలో భద్రపరచడంతో పాటు కౌంటింగ్ ప్రక్రియ కొనసాగనున్న నేపథ్యంలో ఇందుకు సంబంధించిన హాల్ను పరిశీ లించినట్లు తెలిపారు నోబుల్ కళాశాల అన్ని విధాలుగా అనుకులంగా ఉందన్నారు అక్కడే కౌంటింగ్ జరిగేలా చూడాలని ఈ కార్యక్రమంలో తహసీల్దార్ చంద్రశేఖర్రెడ్డి తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.





## స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం
# మహిళా ఉద్యమకారిణి సావిత్రి బాయి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ ప్రతినిధి:డిసెంబర్ 3(సిరి న్యూస్) :** స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి సావిత్రి బాయి పూలే అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే 195 జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయుల తో కలిసి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ .మహిళలకు, ఆడబిడ్డల చదువు కోసం సావిత్రిబాయి పూలే చేసిన విశేష సేవలకు గాను ప్రతి ఏటా జనవరి 03 న వారి సేవలు స్మరించుకుంటూ అధికారికంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటున్నామని గుర్తు చేశారు.నేటి సమాజంలో ప్రతి సామాన్యుడికి , మహిళలకు చదువు ప్రాముఖ్యతను చాటి చెప్పిన వీర వనిత సావిత్రిబాయి పూలే ,అన్నారు సమాజ చైతన్యం విద్యా ద్వారా సాధ్యపడుతుందని మహిళలు విద్యను అభ్యసించి మహిళా ఉపాధ్యాయునిలగా అనేక రంగాల్లో చరిత్రపుటల్లో తమదైన స్థానాన్ని సంపాదించుకున్నారని వివరించారు.ఎందరో మహిళామణులు విద్యా ద్వారా ఉపాధ్యాయులుగా అనేక రంగాలలో ప్రథమ స్థానంలో ఉన్నారన్నారు. మహిళల చదువు, వారి అభ్యున్నతి, మహిళా టీచర్లు గురించి, వారు విద్యను అభ్యసించి మరొకరికి విద్యా బోధన చెప్పవచ్చు అని చెప్పిన వీరవనిత సావిత్రిబాయి పూలే అని గుర్తు చేశారు.ఎంతోమంది త్యాగదనుల ఫలితమే మనకు స్వాతంత్ర్యం సిద్ధించిందని తెలిపారు.



సమాజ చైతన్యంలో మహిళ యొక్క భాగస్వామ్యాన్ని గుర్తు చేస్తూ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ ,జిల్లా విద్యాశాఖ అధికారి విజయ, జెడ్పి సీఈఓ ఎల్లయ్య,డిపిఓ యాదయ్య, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి,ఉపాధ్యాయ సంఘాల నేతలు వెంకట్రామి రెడ్డి, రాజగోపాల్, సబ్బని శ్రీనివాస్ మహిళా ఉపాధ్యాయులు, విద్యా శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతుకు రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య తప్పనిసరి





- కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో కీలకం
- భూమి కలిగి ఉన్న ప్రతి రైతు నమోదు చేసుకోవాలి
- ఇచ్చిన తేదీలలో ఆయా గ్రామాలలో సద్వినియోగం చేసుకోవాలి
- మండల వ్యవసాయ అధికారిని స్వప్న

**కౌడిపల్లి జనవరి 3 ( సిరి న్యూస్ ) :** వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో కీలకం అయినటువంటి ప్రత్యేక రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య కు సంబంధించిన నమోదు ప్రక్రియ జరుగుతుంది. అని భూమి ఉన్న ప్రతి రైతు తప్పనిసరిగా ఈ ప్రత్యేక రైతు విశిష్ట గుర్తింపు సంఖ్యకు సంబంధించిన వివరాలను వ్యవసాయ శాఖకు అందించాలని మండల వ్యవసాయ అధికారిని స్వప్న రైతులకు సూచించారు శనివారం మండల పరిధిలోని ధర్మసాగర్, మహమ్మద్ నగర్, కన్నారం , ముట్రాజ్ పల్లి గ్రామాలలో డ్రైవ్ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ క్రమంలో రైతు తమ 1.పట్టాదారు పాస్ పుస్తకం 2.ఆధార్ కార్డు నెంబరు 3.ఆధార్ కార్డుకు జత చేసినటువంటి మొబైల్ ఫోన్ నెంబరు అందజేయాల్సి ఉంటుంది. ఈ వివరాలను వ్యవసాయ విస్తరనాధికారులకు అందించినట్లయితే 11 అంకెలతో కూడినటువంటి రైతు విశిష్ట సంఖ్య అందజేయబడుతుంది. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతుల కోసం చేపట్టేటువంటి వివిధ సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత ఉండడానికి ఈ విశిష్ట సంఖ్య ఎంతో కీలకం కానుంది. కావున రైతులు తప్పనిసరిగా ఈ రైతు విశిష్ట సంఖ్యను పొందడానికి పైన పేర్కొన్నటువంటి వివరాలు వ్యవసాయ శాఖ ఏ ఈ ఓ లకు అందజేయాలని అన్నారు. ఈ విశిష్ట సంఖ్య కేంద్ర ప్రభుత్వం చేపట్టేటువంటి సంక్షేమ పథకాలైనటువంటి పీఎం కిసాన్ సమ్మాన్ నిధి, ఫసల్ బీమా యోజన,రాష్ట్రీయ కిసాన్ వికాస్ యోజన వంటి పథకాల అమలులో తప్పనిసరి. అవుతుందని ముఖ్యంగా వచ్చే 20 విడత పీఎం కిసాన్ సమ్మాన్ నిధి నిధులు విడుదల కావాలంటే ఈ 11 సంఖ్యల రైతు విశిష్ట సంఖ్య తప్పనిసరి. 05-01-2025 కౌడిపల్లి, సలాబత్ పూర్, 06-01-2025 భుజరంపేట, తిమ్మాపూర్ 07-01-2025 దేవులపల్లి, వెంకటాపురం, నాగ్సన్ పల్లె 08-01-2025 కంచన పల్లి,అంతారం , రాయిలపూర్ 09-01-2025 వెల్మకన్న , కూకట్లపల్లి, వెంకట్రావు పేట, కుషన్ గడ్డ తండా, జాజి తండా 10-01-2025 పీర్ల తండా, తునికి గ్రామాలలో ఈ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుంది, కావున రైతులందరూ తప్పక రైతు నమోదు చేయించుకోవలన్నారు. మండల వ్యవసాయ శాఖ అధికారులు ఆయా గ్రామాల రైతులు తదితరులు ఉన్నారు.

# సావిత్రిబాయి పూలే జయంతి

- మహిళా ఉపాధ్యాయ దినోత్సవం
- స్త్రీ విద్యకు మార్గదర్శకురాలు గుండా మోహన్ రెడ్డి



**నర్సాపూర్ జనవరి 3 (సిరి న్యూస్) :** భారత దేశ మొట్ట మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 195వ జయంతి సందర్భంగా శనివారం నర్సాపూర్ నలంద పాఠశాల కరెస్పాండ్సంట్, ప్రిన్సిపాల్ నర్సింహా రెడ్డి అధ్యర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ గజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం, రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండం మోహన్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. సావిత్రి బాయి పూలె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సావిత్రి బాయి పూలె జన్మదినం పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మహిళా ఉపాధ్యాయులందరికి గౌరవ సూచికంగా పాఠశాలలో ఉపాధ్యాయురాలను శాలువాతో సన్మానం చేసి మహిళా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. మోహన్ రెడ్డి మాట్లాడుతు మహారాష్ట్రలోని సతారా జిల్లా, నైగావ్ లొ 1831లో జన్మించిన సావిత్రి బాయి పూలె,చిన్న వయస్సులోనే సమాజ అభ్యన్నతి కోసం భర్త జ్యోతిభా పూలె బాటలో పయనించి, విద్య రంగానికి ఆమె అమూల్యమైన సేవలను అందిందించి అశేష భారతదేశ ప్రజల గుండెల్లో చిరస్తాయిగా నిలిచి పోయిందన్నారు. భారత దేశ చరిత్ర ఇతిహాసంలో స్త్రీ విద్యకు మార్గదర్శకురాలిగా నిలిచింది అనేక రకాల అవమానాలను జహించి, స్త్రీ విద్య వికాసానికి , సామాజిక సమానత్వానికి ప్రతీకగా నిలిచిన సావిత్రిబాయి పూలే ఆలోచనలు నేటికీ మనందరికీ ప్రేరణ, స్పూర్తిదాయకం అన్నారు.విద్యే దాస్య విముక్తికి, అసమానతల తొలగింపుకు, అస్పృష్యత నివారణకు, లింగ వివక్ష తొలగింపుకు మార్గమమని ఆమె చూపిన దారి ప్రతి తరానికి వెలుగు నింపాలని అన్నారు. అక్షరాస్యురాలై, మహిళా విద్యా వికాసం కోసం ఎనలేని సేవలు అందించి, నేడు అమ్మాయిల చదువులకు ఆదర్శంగా నిలిచిందన్నారు. నిరక్షారాస్యులు లేని భారతవని నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. బడి బయట ఉన్న పిల్లలను బడిలో చేర్పించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విద్యార్థులు కూడా ఈ లక్ష సాధనలో అగ్రభాగాన నిలువాలని బడి బయట పిల్లలను బడిలో చేర్పించుటకు కంకనబద్దులై సావిత్రి బాయి పూలె ఆశయ సాధనలో ముందుండాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.

# సావిత్రిబాయి పూలే ఘనంగా జయంతి

- ఉపాధ్యాయులు రేణుక మాల, విజయ



**శివంపేట్ జనవరి 3 ( సిరి న్యూస్) :** సంకల్పం గొప్పదైతే యావత్తు ప్రపంచం మదిలో చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయి.సావిత్రిబాయి పూలే సేవలు మనిషి మనుగడ ఉన్నంతవరకు ఉంటాయి. సావిత్రిబాయి పూలే ఆదర్శంగా తీసుకోవాలని శివంపేట మండలంలోని శంకర్ తండా ప్రాథమిక పాఠశాలలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శంకర్ తండా ఉపాధ్యాయులు రేణుక మాల, అంగన్వాడి టీచర్ విజయ, రేణుక విద్యార్థులు తదితరులు ఉన్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



**పటాన్ చెరు, జనవరి 3, (సిరి న్యూస్):** స్థానిక డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ప్రభుత్వ డిగ్రీ కళాశాల పటాన్ చెరు లో ప్రిన్సిపాల్ డాక్టర్ వడ్లూరి శ్రీనివాస్ అధ్యక్షతన సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే 1831 జనవరి 3 న మహారాష్ట్రలో జన్మించారని, సావిత్రి బాయి పూలే ఆమె భర్త జ్యోతిరావు పూలే తో కలిసి మహిళ విద్య, సమానత్వం కోసం అమితంగా కృషి చేశారని, పూలే ఒక భారతీయ సంఘసంస్కర్త గా, ఉపాధ్యాయిని గా, రచయిత గా, పేరు పొందారన్నారు. అదే విధంగా తన భర్త జ్యోతిరావు పూలే తో కలిసి కుల మతాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన వ్యక్తిగా ఆధునిక విద్య ద్వారానే స్త్రీకి స్వేచ్ఛ కలుగుతుందని ఆశించి పూణేలో మొట్టమొదటి బాలికల పాఠశాలను ప్రారంభించిందని కుల వ్యవస్థకు అదే విధంగా మహిళల హక్కుల కోసం పోరాటం చేశారని, నూతన వ్యవస్థ కోసం తన ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి సమాజం లోని పురుషాధిక్య సమాజం కుల తత్వం నుండి మహిళలను రక్షించడానికి కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమం కళాశాల జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ ఏ వెంకటేశం, డాక్టర్ కరుణా కుమారి సమన్వయంతో నిర్వహించగా అధ్యాపకులు డాక్టర్ యోగి బాబు, డాక్టర్ పూనం కుమారి, డాక్టర్ జి మల్లిక, డాక్టర్ బేబీ రమణి, డాక్టర్ పి సుజాత, డాక్టర్ ఎం మంజుశ్రీ, ఆర్. శివ దీప్తి, షరీఫ్ మియా, డాక్టర్ జే విమల, ఇతర అధ్యాపకులు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

### జోగిపేటలో



**అందోల్ జనవరి 3( సిరి న్యూస్):** జోగిపేటలో సావిత్రిబాయి పూలే జయంతి పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ డిబి నాగభూషణం మాట్లాడుతూ.. మహిళలకు, ఆడబిడ్డల చదువు కోసం సావిత్రిబాయి పూలే చేసీన విశేష సేవలకు గాను ప్రతి ఏటా జనవరి 03న వారి సేవలు స్మరించుకుంటూ అధికారికంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటున్నామని గుర్తు చేశారు. నేటి సమాజంలో ప్రతి సామాన్యుడికి , మహిళలకు చదువు ప్రాముఖ్యతను చాటి చెప్పిన వీర వనిత సావిత్రిబాయి పూలే ,అన్నారు సమాజ చైతన్యం విద్యా ద్వారా సాధ్యపడుతుందని మహిళలు విద్యను అభ్యసించి మహిళా ఉపాధ్యాయునిలగా అనేక రంగాల్లో చరిత్రపుటల్లో తమదైన స్థానాన్ని సంపాదించుకున్నారని వివరించారు. ఎందరో మహిళా మణులు విద్యా ద్వారా ఉపాధ్యాయులుగా అనేక రంగాలలో ప్రథమ స్థానంలో ఉన్నారన్నారు. మహిళల చదువు, వారి అభ్యున్నతి, మహిళా టీచర్లు గురించి, వారు విద్యను అభ్యసించి మరొకరికి విద్యాబోధన చెప్పవచ్చు అని చెప్పిన వీరవనిత సావిత్రిబాయి పూలే అని గుర్తు చేశారు. ఎంతోమంది త్యాగదనుల ఫలితమే మనకు స్వాతంత్ర్యం సిద్ధించిందని తెలిపారు. సమాజ చైతన్యంలో మహిళ యొక్క భాగస్వామ్యాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చాపల వెంకటేశం, బిఆర్ఎస్ నాయకులు, బబ్లు, రఫిక్, సంతోష్, దాసరి దుర్గేష్, కరుణాకర్, లక్ష్మణ్, విజయ్ కుమార్, బాజీ, వీరేశం, తదితరులు పాల్గొన్నారు.




**అమీన్ పూర్ డిసెంబర్ 3 (సిరిన్యూస్):** సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని డిఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రామచంద్రపురం పరిధిలోని పలు పాఠశాలలకు సావిత్రిబాయి పూలే చిత్రపటాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి డిఎస్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, చైర్మన్ దశరథ్ హాజరై పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు చిత్రపటాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలిగ సావిత్రిబాయి పూలే మహిళల విద్య కోసం చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగ నిలిచిపోతుందని అన్నారు. ఆమె ఆశయాలు, ఆలోచనలు విద్యార్థులకు తెలియజేసి చైతన్యం తీసుకురావాలని ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. సావిత్రిబాయి పూలే చూపిన మార్గంలో నడిచినప్పుడే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బల్ల దశరథ్, శేఖర్, భరత్ కుమార్, మహిపాల్‌తో పాటు ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



**హత్నూర, సిరి :(జనవరి 3):** మహిళలు వంట గదికే పరిమితం అనే భావనను తొలగించి వారిలో విద్యా వికాసానికి పునాదులు వేసిన సావిత్రి భాయి పూలే ఒక గొప్ప సంఘ సంస్కర్త అని గుండ్లమాచునూర్ గ్రామ సర్పంచి బేగరి శ్రీహరి అన్నారు. సావిత్రి భాయి పూలే జయంతిని పురస్కరించుకుని స్థానిక ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం తెలంగాణా మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పురుషాధిక్యత కలిగిన నాటి సమాజంలో స్త్రీ స్వేచ్ఛ,సమానత్వం కోసం ఆమె ఎంతో పోరాటం చేసిందన్నారు. అస్పృశ్యత, అంటరానితనం,లింగ వివక్ష,అసమానతలను రూపుమాపడం ఒక అక్షరాస్యతతోనే సాధ్యమవుతుందనే ఆమె ఆలోచన అద్వితీయమన్నారు. ఆమె ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ గునుకుంట్ల శంకర్, వార్డు సభ్యులు బద్రేశ్, కార్యదర్శి వెంకటరమణారెడ్డి, నాయకులు అశోక్, శేరిబాబు, కృష్ణ, వెంకటేశం, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ వస్తే 6వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి బరిలో నేనున్నానంటూ

- బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రొయ్యల సత్యం ముదిరాజ్



**అందోల్ జనవరి 3 (సిరి న్యూస్) :** అందోల్ జోగిపేట మున్సిపల్ ఎన్నికల 6వ వార్డ్ బరిలో నేనుంటా అని రొయ్యల సత్యం అన్నారు. తెలంగాణ ఉద్యమం సమయంలో ఉద్యమంలో పాల్గొన్న అందోల్ జేఏసీ ఆధ్వర్యంలో జమ్మికుంట సాయిలు బృందం ఆధ్వర్యంలో తెలంగాణ ధూంధాం ఏర్పాటుచేసి మరెన్నో కార్యక్రమంలో పాల్గొని తెలంగాణ ఏర్పడిన తర్వాత 2014 లో మొదటిసారిగా అందోల్ జోగిపేట్ నగర పంచాయతీ ఎన్నికలలో అందోల్ జోగిపేట్ మున్సిపల్ 6వ వార్డ్ నుండి బిఆర్ఎస్ పార్టీ తరఫున పోటీచేసి అందోల్ మాజీ సర్పంచ్ & మాజీ సర్పంచ్ రాచకొండ ప్రదీప్ గౌడ్ చేతిలో స్వల్ప మెజారిటీతో ఓడిపోవడం జరిగింది. ఆయనను గుర్తించిన అప్పటి ఎమ్మెల్యే బాబు మోహన్ తిరుమలయ్య చెరువు ఆయకట్ట చైర్మన్గా రొయ్యల నాగరాణి సత్యం నియమించడం జరిగింది. ఆ తర్వాత అందోల్ జోగిపేట్ మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలుగా రొయ్యల నాగరాణి సత్యం, మరియు రైతు సమన్వయ సమితి కమిటీ సభ్యురాలుగా కూడా అవకాశం కల్పించడం జరిగింది. ఉద్యమం నుండి ఇప్పటివరకు పార్టీలోనే కొనసాగుతున్నారు ప్రస్తుతం అందోల్ జోగిపేట్ మున్సిపల్ ఆరో వార్డు ఇంచార్జిగా రొయ్యల సత్యం కొనసాగుతున్నారు. మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆశీస్సులు తనకే ఉన్నాయంటూ 6వ వార్డ్ బీసీ రిజర్వేషన్ బరిలో నేను ఉంటానని తెలిపారు.






## 4న ఆర్టీసీ డ్రైవర్లకు కంటి పరీక్షల నిర్వహణ

**సంగారెడ్డి, జనవరి 3(సిరి న్యూస్) :** సంగారెడ్డి జిల్లాలో ఈనెల 4న ఆర్టీసీ బస్ డిపోలలో డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షల శిబిరాలు నిర్వహించనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం.వసంతరావు తెలిపారు. ఈ కంటి పరీక్ష శిబిరాలను జిల్లాలోని సంగారెడ్డి, జహీరాబాద్, నారాయణఖేడ్ మరియు బీహెచ్ఈఎల్ ఆర్టీసీ బస్ డిపోలలో నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ శిబిరాల్లో పారా మెడికల్ ఆప్తాల్మిక్ అధికారులు, కంటి వైద్యులు పాల్గొని ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు ఆర్టీసీ డ్రైవర్లకు సమగ్ర కంటి పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు జిల్లాలోని ఆర్టీసీ డ్రైవర్లందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తప్పనిసరిగా కంటి పరీక్షలు చేయించుకోవాలని కోరారు.

## యాసంగికి సరిపడా యూరియా
# అందుబాలో ఉంచాలి

- ఆయిల్ పామ్ సాగుతో రైతులు అధిక ఆదాయం
- ఆయిల్ ఫామ్ మొక్కకు, డ్రిప్ కు 90% సబ్సిడీ
- ఎరువుల దుకాణల ఆకస్మిక తనిఖీ
- మండల వ్యవసాయ అధికారిని స్వప్న





**కౌడిపల్లి జనవరి 3 ( సిరి న్యూస్) :** యాసంగి పంటకు రైతులకు యూరియా సరిపోయేంత అందుబాటులో ఉంచాలని మండల వ్యవసాయ అధికారిని స్వప్న మండల డీలర్లకు సూచించారు. కౌడిపల్లి మండలంలో ప్యాక్స్ మహమ్మద్ నగర్‌లో 560 యూరియా బస్తాలు అందుబాటులో ప్రస్తుతం ఉంది అని యాసంగికి సరిపడా యూరియా అందుబాలో ఉంచాలని రైతులకు ఎటువంటి ఇబంది లేకుండా చూడాలి అని ప్యాక్స్ మహమ్మద్ నగర్, డీసీఎంఎస్ కౌడిపల్లి ఇతర ఎరువుల దుకాణాలు తనిఖీ చేసి డీలర్లకు సూచించడం జరిగిందన్నారు. ఆయిల్ పామ్ సాగుతో రైతులు అధిక ఆదాయం ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు పొందవచ్చని మండల వ్యవసాయ అధికారిణి స్వప్న అన్నారు.శనివారం తునికి గ్రామంలో హరికృష్ణ రైతు 10 ఎకరాల వ్యవసాయ భూమి లో ఆయిల్ పామ్ ప్లాంటేషన్ కార్యక్రమం ప్రారంభించింది.ఈ సందర్భంగా ఏవో స్వప్న మాట్లాడుతు ప్రభుత్వం ఆయిల్ పామ్ మొక్కకు, డ్రిప్‌నకు 90సబ్సిడీ ఇస్తుంది అని తెలిపారు. ఈ సదవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ ఫీల్డ్ ఆఫీసర్లు శ్రీధర్, అజయ్,తదితరులు ఉన్నారు.

## హనుమాన్ ఆలయాలలో ప్రత్యేక పూజలు అన్నదానం





- ఆలయాల్లో చందన అలంకరణ, పంచామృత అభిషేకం
- భక్తి మార్గంతో మనసు ప్రశాంతత
- భగవత్ కార్యాం లో భాగ స్వాములు కావాలి
- దేశాయి పేట మెట్టు రాములు శర్మ

**కౌడిపల్లి జనవరి 3 ( సిరి న్యూస్):** మండల పరిధిలోని వెల్మకన్న గ్రామం లోని బాలవిర హనుమాన్ ఆలయం వద్ద శనివారం పురస్కరించుకుని ఆలయ పూజారి మెట్టు రాములు శర్మ ఉదయం పంచామృత అభిషేకం, చందనలంకరణ, అలంకరణ తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాలను అందించారు. ముప్పిడి శ్రీనివాస్ గౌడ్,కుటుంబ సభ్యులు ఎన్నారై లండన్ భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే మండల పరిధి కంచనపల్లి గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, మాధవి, పట్లోరి మాధవి శ్రీనివాసరావు, కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కొట్టాల గ్రామ వీర హనుమాన్ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. గ్రామనికి చెందిన వడ్ల శ్రీకాంత్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్టు రాములు శర్మ మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు, దాతలకు ఆశీర్వచనాలు అందజేసి భగవత్ కార్యక్రమాల్లో అందరు భాగస్వాములు కావాలన్నారు. భగవంతుని ఆశీస్సులు అందరిపై ఉండి ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పెద్దలు, భక్తులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## తప్పల తడకగా మున్సిపల్ ఓటరు ముసాయిదా..

- మున్సిపల్ కమిషనర్ తక్షణమే తప్పులను సరి చేయాలి
- మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ళ మల్లికార్జున్ గౌడ్



**మెదక్, జనవరి 3 (సిరిన్యూస్) :** పట్టణంలో 32 వార్డుల ఓటరు లిస్టు డ్రాఫ్ట్ చేసి పొందుపర్చిన జాబితా లో తీవ్ర తప్పిదాలు ఉన్నాయని వాటిని వెంటనే సవరించాలని మున్సిపల్ మాజీ చైర్మన్ అరేళ్ళ మల్లికార్జున్ గౌడ్ అన్నారు. శనివారం మాజీ కౌన్సిలర్ లతో కలిసి మున్సిపల్ కమిషనర్ గారికి వారి కార్యాలయంలో మెమోరండం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికల నేపధ్యంలో మున్సిపల్ కార్యాలయం ప్రచురించిన ఓటరు ముసాయిదా జాబితా లో పూర్తిగా తప్పులు ఉన్నట్లు తెలిపారు.ఒక వార్డుకు సంబంధించిన ఓటర్లు మరో వార్డులో రావడం జరిగిందన్నారు. గతంలో డ్రాఫ్ట్ చేసిన విధంగా లేవని కార్యాలయ సిబ్బంది అధికారులు ఫీల్ లోకి వెళ్ళి 2020 ఏ విధంగా ఉందో డోర్ టు డోర్ , క్షేత్ర స్థాయిలో సమగ్ర విచారణ జరిపి జాబితాను సిద్ధం చేయాలన్నారు. బీ.ఆర్. ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు మెమొరండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లు అకిరెడ్డి కృష్ణ రెడ్డి , మామిళ్ళ ఆంజనేయులు, గడ్డమీది కృష్ణ గౌడ్ , సులోచన ప్రభు రెడ్డి, ఆర్కె శ్రీనివాస్, మాయ మల్లేశం , శ్రీనివాస్, ఏనుగుల రాజు, న్యాయవాది జీవన్ రావు,నాయకులు మెడిశెట్టి శంకర్, గోపాల్,రుక్మ చారి ,లక్ష్మణ్,మోహన్ తదితరులు ఉన్నారు.

## విశ్రాంత పోలీసు అధికారుల సంఘం
# క్యాలెండర్ ఆవిష్కరణ




**పటాన్ చెరు, జనవరి 3, (సిరి న్యూస్):** పటాన్ చెరు పోలీసు స్టేషన్ పరిధిలో నివాసము ఉంటున్న పదవీ విరమణ పొందిన పోలీసు అధికారుల వెల్ఫేర్ సంఘము క్యాలండర్ ను శనివారం నాడు పటాన్ చెరు సీ ఐ వినాయక్ రెడ్డి పటాన్ చెరు పోలీసు స్టేషన్ లో శనివారం నాడు ఆవిష్కరణ చేశారు. విశ్రాంత పోలీసు అధికారుల సంఘం జనరల్ సెక్రెటరీ మహేష్ రిటైర్డ్ ఎస్ఐ, సంఘ సభ్యులు బాల్ రాజ్ రిటైర్ ఎస్ ఐ, శ్రీనివాస్ రావు. పీ విజయ్ కుమార్, మఠం చంద్రశేఖర్, ఎం ఏ కరీం లు పాల్గొన్నారు. వారందరినీ సీ ఐ వినాయక్ రెడ్డి తో పాటు ఎస్ ఐ మహేశ్వర్ రెడ్డి లు శాలువా ల తో సత్కరించి, సన్మానించి 2026 సంవత్సరం పోలీసు క్యాలెండర్ ను ఆవిష్కరించినారు.

## జిల్లాలో ఈనెల 4న ఆర్టీసీ డ్రైవర్లకు
# కంటి పరీక్షల నిర్వహణ

**సంగారెడ్డి, జనవరి 3, (సిరి న్యూస్) :** సంగారెడ్డి జిల్లాలో ఈనెల జనవరి 4న (ఆదివారం) ఆర్టీసీ బస్ డిపోలలో డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షల (ఐ చెక్ అప్) శిబిరాలు నిర్వహించనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం. వసంతరావు తెలిపారు. ఈ కంటి పరీక్ష శిబిరాలను జిల్లాలోని సంగారెడ్డి, జహీరాబాద్, నారాయణఖేడ్, బీహెచ్ఈఎల్, ఆర్టీసీ బస్ డిపోలలో నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ శిబిరాల్లో పారామెడికల్ ఆప్తాల్మిక్ అధికారులు, కంటి వైద్యులు పాల్గొని ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు ఆర్టీసీ డ్రైవర్లకు సమగ్ర కంటి పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. జిల్లా లోని ఆర్టీసీ డ్రైవర్లందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తప్పనిసరిగా కంటి పరీక్షలు చేయించు కోవాలని కోరారు.

## నేడు పటాన్ చెరులో జాతీయ స్థాయి
## బాడీ బిల్డింగ్ ఛాంపియన్షిప్ పోటీలు

- ఏర్పాట్లను పరిశీలించిన పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి
- హాజరుకాన్న వివిధ రాష్ట్రాల క్రీడాకారులు

**పటాన్ చెరు, జనవరి 3 (సిరి న్యూస్) :** పటాన్ చెరు పట్టణం లోని మైత్రి మైదానం వేదికగా ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు జిఎంఆర్ ఆల్ ఇండియా బాడీ బిల్డింగ్ ఛాంపియన్షిప్ పోటీలకు సర్వం సిద్ధం చేసినట్లు పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. నేటి తరం యువతను ప్రోత్సహించేలా ఈ పోటీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరిలో వ్యాయామంపై ఆసక్తి పెంపొందించేలా కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. యువత పెడదారి పట్టకుండా క్రీడలపై ఆసక్తి పెంపొందించు కోవాలని విజ్ఞప్తి చేశారు. పటాన్ చెరు నియోజకవర్గంలో మొట్టమొదటి సారి జాతీయస్థాయి బాడీ బిల్డింగ్ పోటీలు నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం తో పాటు దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొన బోతున్నారని తెలిపారు. క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి స్థాయి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సదవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు.





# మహిళా ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకం

- జిల్లా కలెక్టర్ ప్రావీణ్య
- సావిత్రిబాయి పూలే ఆశయాలు నెరవేర్చాలి
- టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జయప్రకాష్ రెడ్డి


**సంగారెడ్డి, జనవరి 3(సిరి న్యూస్) :** విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో మహిళా ఉపాధ్యాయుల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్‌లో సావిత్రిబాయి పూలే 195వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జయప్రకాశ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మహిళా ఉపాధ్యాయులపై ఉందని అన్నారు. ప్రతి విద్యార్థికి ఉపాధ్యాయులే రోల్ మోడల్ అని పేర్కొన్నారు. భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలని, మహిళల కోసం తొలి పాఠశాలను స్థాపించిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని, వారి జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం గర్వకారణమన్నారు.జిల్లాలోని ఉపాధ్యాయుల్లో సుమారు 50 శాతం మహిళా ఉపాధ్యాయులే ఉన్నారని, విద్యా వ్యవస్థలో మహిళా ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. సావిత్రిబాయి పూలే స్థాపించిన తొలి పాఠశాల వల్లనే నేడు మహిళలు విద్యావంతులై వివిధ రంగాల్లో ఉన్నత స్థాయికి చేరుకున్నారని పేర్కొన్నారు. యువతలో వ్యసనాలను రూపు మాపేందుకుఉపాధ్యాయులు సమాజానికి దిశానిర్దేశం చేయాలనిపిలుపునిచ్చారు. ఈ విద్యా సంవత్సరంలో పదవ తరగతి ఫలితాల్లో జిల్లాను రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలపడంతో పాటు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ,మూఢనమ్మకాలు, దురాచారాలు రాజ్యమేలుతున్న కాలంలో ఎన్నో అవమానాలు, కష్టాలను ఎదుర్కొని సమాజ మార్పు కోసం సావిత్రిబాయి పూలే, జ్యోతిబా పూలే కృషి చేశారని అన్నారు. వారి అహర్నిశల సేవల ఫలితంగానే నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ తమకంటూ ప్రత్యేక గుర్తింపు సాధించారని పేర్కొన్నారు. సమాజాన్ని మార్చిన గొప్ప వనిత సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. పిల్లలకు కాలానుగుణంగా మంచి-చెడును బోధించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని, మహిళల పట్ల సమాజంలో ఆలోచన ధోరణి మారాలని, సావిత్రిబాయి పూలే ఆశయాలను నెరవేర్చాలని కోరారు. జిల్లాలో పూలే భవనానికి కేటాయించిన స్థలంలో భవన నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ను కోరారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన పదిమంది మహిళా ఉపాధ్యాయులను జిల్లా కలెక్టర్, టీజీఐఐసీ చైర్‌పర్సన్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా ఇంటర్మీడియట్ శాఖ అధికారి గోవింద్ రామ్, జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షుడు బీరమ్య యాదవ్, యువజన సంఘాల అధ్యక్షుడు కూన వేణుగోపాల్, టీజీవో జిల్లా అధ్యక్షుడు వైద్యనాథ్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు జావిద్ అలీ, బీసీ సంఘాల ప్రతినిధులు మల్లికార్జున్ పాటిల్, ప్రభు గౌడ్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ విద్యా సంస్థలు

- పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి
- మెదక్ ఎం పీ రఘునందన్ రావు



**రామచంద్రాపురం, పటాన్ చెరు, జనవరి 3, (సిరి న్యూస్,) :** కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో మెరుగైన విద్య బోధన అందిస్తున్నామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం రామచంద్రాపురం జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పాఠశాల ప్లాటినం జూబ్లీ వేడుకల్లో మెదక్ ఎంపీ రఘునందన్ రావు, శాసన మండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డిల తో కలిసి ఎమ్మెల్యే జీఎంఆర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేజీ నుండి పీజీ వరకు ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉచిత విద్యను అందించాలన్న సమున్నత లక్ష్యంతో పటాన్ చెరు పట్టణంలో ప్రభుత్వ విద్యాసంస్థలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇటీవల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల సైతం ప్రారంభించడం జరిగిందని తెలిపారు. అతి త్వరలో యంగ్ ఇండియా ఇంటి గ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల సైతం ఏర్పాటు కాబోతుందని తెలిపారు. తల్లి దండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఉన్నత లక్ష్యంతో విద్యను అభ్యసించి చదువుకున్న పాఠశాలకు పుట్టిన ఊరుకు మంచి పేరు తీసుకుని రావాలని కోరారు. మాదక ద్రవ్యాల రహిత సమాజం ఏర్పాటులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. మెదక్ ఎంపీ రఘునందన్ రావు తో పాటు స్థానిక కార్పొరేటర్లు సింధు ఆదర్శ్ రెడ్డి, మెట్టు కుమార్ యాదవ్, పుష్ప నగేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, గోదావరి అంజిరెడ్డి, పరమేష్ యాదవ్, ఐలేష్ యాదవ్, కుమార్ గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పీ పీ రాథోడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# నిమ్జ్ భూసేకరణపై చర్చించకుండానే వెనుదిరిగిన జేసీ

- భూసేకరణ నోటిఫికేషన్ రద్దు చేయాలని రైతుల ఆందోళన
- తహసీల్దార్‌పై అసహనం వ్యక్తం చేసిన జేసీ

**ఝరాసంగం జనవరి 3 (సిరి న్యూస్) :** జాతీయ పెట్టుబడుల ఉత్పాదక మండలి(నిమ్జ్) ప్రాజెక్ట్ కొరకు ఝరాసంగం మండల పరిధిలోని ఎల్గోయి గ్రామంలో 195 ఎకరాల భూమిని రెండవ విడుతలో సేకరించడానికి రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం జులై 18న నోటిఫికేషన్ విడుదల చేసింది. ఐదు మాసాల తర్వాత డిసెంబర్ 23న రెవెన్యూ అధికారులు ప్రజాభిప్రాయ సేకరణ నిమిత్తం గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు. మొదటి విడుతలో దాదాపు గ్రామానికి చెందిన 1800 ఎకరాల భూమిని ఇచ్చామని మిగిలిన కొద్దిపాటి భూమి సారవంతమైందని, మూడు పంటలు పండే భూమిని ఇచ్చే ప్రసక్తే లేదని భూమి కోల్పోతున్న రైతులు,రైతు కూలీలు ముక్త కంఠంతో తేల్చిచెప్పారు. చేసేదేమిలేక అధికారులు వెనుదిరిగారు. తహసీల్దార్‌పై అసహనం వ్యక్తం చేసిన జేసీ నిమ్జ్ రెండవ విడుత భూసేకరణ ప్రక్రియ ఎలా కొనసాగుతుంది అనే విషయాన్ని పరిశీలించడానికి శనివారం సంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ మాధురి తహసీల్దార్ కార్యాలయానికి వచ్చారు. ముందుగా గ్రామానికి చెందిన అన్ని పార్టీల నాయకులను మాత్రమే పిలవండి వారితో మాట్లాడుదాం అని తహసీల్దార్‌కు సమాచారం ఇచ్చారు. ఎల్గోయి గ్రామానికి చెందిన రైతులు ఎక్కువ సంఖ్యలో తరలి వచ్చి కార్యాలయం ముందు అందోళన చేపట్టారు. అంతలోనే జేసి రావడంతో కార్యాలయం ముందు రైతుల నిరసనను చూసి తహసీల్దార్‌పై ఆగ్రహం వ్యక్తం చేసి వెంటనే వెళ్ళిపోయారు. జేసీ వెళ్ళిపోయే ముందు బిడకన్నె గ్రామానికి చెందిన కిష్టయ్య అనే రైతు సంవత్సరాల తరబడి భూసమస్యను పరిష్కరించాలని కార్యాలయం చుట్టూ తిరిగినా సమస్యను పరిష్కరించడంలేదని మీరైనా సమస్యను పరిష్కరించాలని కాళ్ళపై పడబోగా సిబ్బంది అడ్డుకున్నారు. మేదపల్లి గ్రామానికి చెందిన (తీన్మార్ మల్లన్న టీం సభ్యులు) నర్సిములు అనే రైతు మండలంలో అనుమతి లేకుండా ప్రైవేట్ వెంచర్లకు ఎర్రమట్టి తరలిస్తున్నా తహసీల్దార్ పట్టించుకోవడం లేదని మాముళ్లు తీసుకుని వారికి సహకరిస్తున్నారని,రిజిస్ట్రేషన్‌ల విషయంలో అవకతవకలకు పాల్పడుతున్నారని వెంటనే తహసీల్దార్‌ను మండలం నుండి బదిలీ చేయాలని జేసీకి వివరించారు.



**భూసేకరణ నోటిఫికేషన్ రద్దుచేయాలని రైతుల ఆందోళన**

ఎల్గోయి గ్రామ రైతులు తహసీల్దార్ కార్యాలయానికి జేసీ వస్తుందని తెలిసి ఉదయమే వచ్చి కార్యాలయం ముందు బైఠాయించి నిరసన చేపట్టారు. జేసీ రైతులతో మాట్లాడుకుండానే వెనుదిరిగి పోవడంతో రైతులు మాట్లాడుతూ పిలిపించి మాట్లాడకుండా వెళ్లడం అవమానించడమేనని రైతులు వాపోయారు. అనంతరం ఆర్డీఓ దేవుజా,నిమ్జ్ స్పెషల్ డిప్యూటి కలెక్టర్ విశాలాక్షిలను కలిసి ఇప్పటికే సేకరించిన భూమికి 2013 చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించాలి.రైతులకు,రైతు కూలీలకు పునరావాసం కల్పించాలని కోరారు. రోజుకో అధికారి బదలీ కావడంతో కొత్తగా వచ్చిన వారికి మళ్ళీ మొదటి నుండి వివరించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. జేసీ వస్తుందని రైతులను పిలిచి కాలయాపన చేశారే తప్ప జేసీతో మాట్లాడించలేక పోయారని రైతులు తహసీల్దార్‌పై నిరసన వ్యక్తం చేశారు.